## కామెడీ కథ

**రోడ్డు మీద మనమొక్కళ్లమే నడుస్తూ వెళ్తున్నప్పుడు కలిగే ప్రధానమైన ఇబ్బంది... నవ్వొస్తే గట్టిగా పైకి నవ్వలేకపోవడం (చూసేవాళ్లు వేరే రకంగా అర్థం చేసుకోవచ్చు!)**

**మన ముందరలేని మూడో వ్యక్తి మీద జోకులేసుకుని నవ్వడం నీచం.**

**ఎదుటి వ్యక్తి మీద జోకేసి నవ్వడం మధ్యమం.**

**మనమీద మనమే జోకులేసుకుని నవ్వడం ఉత్తమం!**

కోపమొస్తే నిగ్రహించుకోవడం సులభమే కానీ నవ్వొస్తే ఆపుకోవడం మాత్రం మహా కష్టం!

ఎదుటి మనిషి ఏడుస్తుంటే అన్ని వేళలా మనకీ ఏడుపు రావాలని రూలేమీ లేదు కానీ, నవ్వుతున్నపుడు మాత్రం ఆ మనిషి ముఖంలోకి తదేకంగా చూస్తే మనం కూడా నవ్వకుండా ఉండలేం!

అంతటి మహత్తరమైన శక్తి ఉంది నవ్వులో!

'అలాంటిది... తను నవ్వినందుకు మూర్తికెందుకు కోపం రావాలీ?' కామెడీ కథ రాసినంత సీరియస్‌గా ఎంత ఆలోచించినా నీలిమకు ఒక్క పాయింటూ తట్టలేదు.

తను చేసిన తప్పేమిటి నిజానికి?

అతను ఆఫీసుకెళ్తుంటే గుమ్మంలో నిలబడి చూస్తూ నవ్వింది.

తన నవ్వు చూసి తనని పెళ్లి చేసుకున్న మూర్తికి ఇవాళ తను నవ్వితే కోపం వచ్చింది.

ఇదేమి చోద్యం?!

పోనీ తను వేరే వాళ్లెవరినైనా చూస్తూ నవ్విందా అంటే... అదీ లేదు. అతగాడ్ని చూసే నవ్వింది.

ఆ సమయంలో అతనేం చేస్తున్నాడన్నదే ఇక్కడ ప్రశ్న.

సందు చివర మలుపులో అడ్డొచ్చిన సైకిల్ కుర్రాడికి స్కూటర్‌తో డాష్ ఇవ్వబోయి సడెన్ బ్రేకు వేసి జారి కింద పడబోయి అతికష్టం మీద ఒంటికాలి మీద బ్యాలెన్స్ చేసుకుని పైకి లేవబోతూ తనవైపు చూశాడు.

చిల్లుపడ్డ బెలూన్‌లోంచి గాలి బయటకొచ్చినట్లు తనకి ఆపుకోలేనట్లుగా నవ్వొచ్చింది.

''మొగుడు కింద పడితే చూసి అయ్యో అనక పోగా పగలబడి నవ్వుతావా? దుర్మార్గ స్త్రీ (అతను తెలుగులో కొంచెం వీక్‌లెండి!)'' అన్నట్లుగా గుర్రుగా తనవైపు చూసి స్కూటర్ స్టార్ట్ చేసుకుని వేగంగా వెళ్లిపోయాడు మూర్తి.

'నవ్వొస్తే నవ్వుకోవడం, ఏడుపొస్తే ఏడ్వడం కూడా తప్పేనా?' అనుకుంది నీలిమ.

'ఫలానా సీనులో ఫలానా ఎక్స్‌ప్రెషనే రావాలి అనుకోవడానికి ఇదేమైనా నాటకమా? సినిమానా?' అనుకుని నిట్టూర్చింది.

అయినా ఆ సమయంలో తనకి నవ్వు రావడానికి కూడా కారణం ఉంది.

# నవ్వు

ఆ టైమ్‌లో స్కూటర్ నడుపుతున్న మూర్తి దృష్టి రోడ్డుమీద లేదు. సందు చివర మేడమీద పుస్తకం చదువుకుంటూ పిట్టగోడ నానుకుని నిల్చున్న అమ్మాయి మీద ఉంది.

రోజూ మూర్తి ఆఫీసుకెళ్లే సమయానికి డాబా మీదకెక్కి పిట్టగోడ నానుకుని పుస్తకం చదువుకోవడం ఆ అమ్మాయికలవాటు.

ఆ అమ్మాయి తనని చూస్తోందో లేదోనని గమనించడం మూర్తికి అలవాటు.

మూర్తి ఆ అమ్మాయిని గమనిస్తున్నాడా లేదా అని చూడటం తనకి అలవాటు.

ఈ రోజిలా జరిగేసరికి తనకి అనుకోకుండా నవ్వొచ్చింది.

మూర్తికి కోపం వచ్చింది.

మధ్యాహ్నం రెండుసార్లు అతని ఆఫీసుకి ఫోన్ చేసింది.

కోపం తగ్గలేదనడానికి సూచనగా పొడిపొడిగా మాట్లాడాడు.

'ఈ రోజుకి యుద్ధం తప్పదు' అనుకుంది నీలిమ.

★ ★ ★

మూర్తి ఆఫీసు నుంచి వచ్చేసరికి సీరియస్‌గా పాత పుస్తకాలు సర్దుతోంది నీలిమ.

''ఏమిటా వెకిలి నవ్వులు అసహ్యంగా'' అన్నాడు మూర్తి ధుమధుమలాడుతూ.

అతని ముఖం చూస్తుంటే మళ్లీ ప్రొద్దుటి దృశ్యం గుర్తొచ్చి, వస్తున్న నవ్వుని ఆపుకోవడానికి కష్టపడాల్సి వచ్చింది నీలిమకి.

ఆకునూరి మురళీకృష్ణ

''నేనిప్పుడేం నవ్వడం లేదే?'' తన సీరియస్ ఎక్స్‌ప్రెషన్‌ని ఏమాత్రం మార్చకుండా అంది నీలిమ.

''ఇప్పుడు కాదు.. పొద్దున్న'', సీరియస్‌గా అన్నాడు మూర్తి.

నీలిమ మళ్లీ వస్తోన్న నవ్వునాపుకుంది.

''పొద్దున్నెప్పుడూ...'' అంది అమాయకంగా.

''ఆహా... ఎంత అందంగా అబద్ధమాడుతోంది? ఆ ముఖం చూడు... పొద్దున్న నేను సందు చివర బాలెన్స్ తప్పి కింద పడబోతుంటే చూసి నువ్వు పళ్లికిలిస్తూ నవ్వడం నేను చూడలేదనుకున్నావా?''

ఈసారి నవ్వునాపుకోవడం నీలిమకి సాధ్యం కాలేదు. వస్తున్న నవ్వు వాల్యూమ్‌ని సాధ్యమైనంత వరకూ తగ్గించి చిన్నగా నవ్వుతూ అంది.

''ఓహో.. అదా? మిమ్మల్నలా చూస్తే నాకు అనుకోకుండా నవ్వొచ్చేసింది. నా నవ్వు నేను నవ్వుకుంటే కూడా తప్పేనా? అయినా హాస్యం కరువైపోతోందని పత్రికల్లోనూ, పుస్తకాల్లోనూ గోలపెడుతుంటే మీరేమిటండీ వస్తోన్న నవ్వుని కూడా ఆపుకోమంటారు?''

ఆమె సమాధానానికీ, ఆమె నవ్వుకీ అతనికి తిక్క రేగింది.

''అదే...అదే... ఆ వెటకారం చూస్తేనే నాకు ఒళ్లుమండుతుంది. మొగుడు చావుబతుకుల్లో ఉంటే చూస్తూ నవ్వుకోవడాన్ని హాస్యం అనరు. శాడిజం అంటారు'' అన్నాడు కసిగా.

అతనలా వాదిస్తోంటే నీలిమకి కోపం రావడం లేదు... పైగా నవ్వొస్తోంది.

''ఎందుకంత పెద్ద మాటలంటారు? అసలా సమయంలో మీ దృష్టి ఆ మేడ మీద అమ్మాయి మీద కాకుండా రోడ్డుమీద ఉండి ఉంటే ఈ గొడవే ఉండేది కాదుగా'' అంది అతన్ని రెచ్చగొడుతూ.

మూర్తికి ఒళ్లు మండిపోయింది.

''అంటే ఏమిటి నీ ఉద్దేశం? నేనా అమ్మాయిని చూస్తూ ఒళ్లుమరిచి పోయి కింద పడ్డాననంటావా? అది చూసి 'ఈ వెధవకి తిక్క బాగా కుదిరిందను'కుని నువ్వు నవ్వుకున్నావా?'' కోపంగా అన్నాడు.

''అలా అని నేనన్నానా? మీరే చెప్పండి... రోడ్డు మీద దిక్కులు చూస్తూ నడుస్తున్న మనిషి సడన్‌గా అరటిపండు తొక్కమీద కాలేసి జారిపడితే మీరు నవ్వుతారా నవ్వరా? ఏమైనా దెబ్బలు తగిలితే 'అయ్యో పాపం' అనిపిస్తుంది. కానీ ముందుగా మనకి వచ్చేది మాత్రం నవ్వే. కాదంటారా?'' ప్రశ్నించింది నీలిమ.

''కచ్చితంగా కాదంటాను. అలా నవ్వడం నీలాంటి వాళ్లు చేసే పని. నేను మాత్రం అలా చెయ్యను. చేతనైతే అతనికి సాయం చేస్తాను. లేక

పోతే నా దారిన నేను పోతాను తప్ప నవ్వ ంగాక నవ్వను'' బింకంగా అన్నాడు మూర్తి.

'టీవీలో రోజూ రాత్రి 'టామ్ అండ్ ె్రరీ' కార్టూన్ పెట్టుకుని ఎలక పిల్లిని నానా తి లూ పెడుతుంటే చూస్తూ పగలబడి నవ్వే అత ా ఆ మాటలంటున్నది?' అనుకుంటూ ి తగా చూసింది నీలిమ.

''అయితే అలా నవ్వడం తప్పంటారా ి?'' అంది అమాయకంగా ముఖంపెట్టి.

''తప్పా...తప్పున్నరా!'' మందలిస్తున్న ్లగా అన్నాడు మూర్తి.

''ఏమోనండీ.. నాకు చిన్నప్పట్నుంచీ ప్ర చిన్న విషయానికీ నవ్వుకోవడం బాగా అల ైపో యింది''

''అదేమరి.. ప్రతి విషయాన్నీ జోవి ల్‌గా తీసుకుంటే ఇంక జీవితంలో సీరియస్‌నె ఉుం టుంది? అందుకే నువ్వేం సాధించలేకపోతు ్నవు. అదే నన్ను తీసుకో.. ఏదెంత వరకూ ఉ ాలో అంతవరకే. లిమిటుంటుంది ప్రతీదానికీ. ందుకే అన్నింటా విజయం నాదే. మనమీద మనకి

లుండండి చాలు. పందెం... మీరలా ఉండగలిగితే నేను చేసింది తప్పని ఒప్పుకుంటాను''

మూర్తి గొంతులో పచ్చివెలక్కాయ పడ్డట్లయింది.

''ఏం ఉండలేరా?'' రెచ్చగొట్టింది నీలిమ.


''ఎందుకుండలేనూ? అది నీలాంటి వాళ్లకి కష్టమేమో కానీ నాలాంటి వాళ్లకి పెద్ద విషయమేం కాదు. ఒక్క వారం కాదు... రెండు వారాలు నవ్వకుండా ఉంటాను'' అన్నాడు పంతంగా.

''పందెం'' అంది నీలిమ నవ్వుతూ.

తనూ నవ్వబోయి ఆపేశాడు మూర్తి.

★ ★ ★

'నవ్వకుండా ఉండటం పెద్ద కష్టమా? చెట్లూ చేమలూ జంతువులూ పక్షులూ



కంట్రోలుండాలోయ్'' రెచ్చిపోసాగాడు మ ర్తి.

''అయితే మీ నవ్వుమీద మీకు కంట్రో ందం టారు''

''బంగారంలా'' నవ్వుతూ అన్నాడు.

''నవ్వకుండా ఎన్ని రోజులైనా ఉండ లనం టారు?''

''మహారాజులా'' విలాసంగా అన్నాడు.

''ఎన్ని రోజులో అక్కర్లేదు.. ఒక్క వార రోజు

నవ్వుతున్నాయా? అవి బ్రతకడం లేదూ? నన్ను అవమానపరుస్తూ నవ్వింది కాక పైగా తన నవ్వుని సమర్థించుకుంటూ పందెం కాస్తుందా.. చూపిస్తాను నా తఢాకా ఏమిటో' అనుకున్నాడు మూర్తి ఆవేశంగా.

సీరియస్‌గా బట్టలు మార్చుకుని స్నానం చేసి వచ్చాడు.

సీరియస్‌గానే భోజనం చేశాడు. సీరియస్‌గానే పేపర్ చదివాడు. రోజూ కంటే ఎక్కువ జ్ఞానం వచ్చేసినట్లనిపించింది.

అసలిన్నాళ్లూ తనిలా సీరియస్‌గా ఉండకుండా ఎంతో కోల్పోతున్నాడనిపించింది. 'ఇక నుంచీ ఇలాగే ఉండాలి' అనుకున్నాడు.

'ఏ విషయాన్నయినా తనకి అనుకూలంగా మలచుకోవడంలో తనకి తానే సాటి!' గర్వంగా నవ్వుకోబోయి పందెం సంగతి గుర్తొచ్చి ఆగిపోయాడు.

పిల్లలు చుట్టూ చేరి అల్లరి చేస్తూ మా ్లాడు తుంటే వాళ్లతో కూడా గంభీరంగానే ాట్లా డాడు.

''నాన్న మూడ్ బావులేనట్లుంది'' అ కున్నా రేమో... వాళ్లు తుర్రుమంటూ నీలిమ ్గరకి పోయి ఇంక మూర్తి జోలికే రాలేదు.

అతని మనసు ఒక్క క్షణం చివుక్కుమం .

'పసిపిల్లలు... సీరియస్‌నెస్ విలువ వ కింకా తెలీదు' అంటూ సరిపెట్టుకున్నాడు.

రాత్రి పడుకోబోయే ముందు పిల్లల్ని ్కన కూర్చోపెట్టుకుని 'టామ్ అండ్ జెర్రీ' ర్టూన్ చూడాలని మనసు పీకింది గానీ మళ్లీ పొ ాట్న నవ్వితే మొదటికే మోసం వస్తుందని ఆ రికని అణిచేసుకున్నాడు.

★ ★ ★

మర్నాడు ఆఫీసులో కూడా మూర్తి ఆ ందెం సంగతి మర్చిపోలేదు.

## తెలుగు తెరపై జాకీ ష్రాఫ్

**దాదాపు రెండున్నర దశాబ్దా క్రితం 'హీరో' సినిమాతో హిందీ హీరో అ న జాకీ ష్రాఫ్ ఇప్పుడు బాలీవుడ్‌లో కొ ముఖ్య పాత్రల్లో అప్పుడప్పుడూ కనిపిస్తున్నా ు. విష్ణు హీరోగా ఇటీవలే ప్రారంభమైన తెలుగు చిత్రంలో జాకీష్రాఫ్ నటించడానికి ంగీకరించాడు. సురేష్‌కృష్ణ దర్శకత్వం వహిం ఈ సినిమాలో జాకీష్రాఫ్ ఓ కీలకమైన పాత్ర పోషిస్తున్నట్టు వార్తల ద్వారా తెలుస్తోంది. మరి ఈ సినిమా తర్వాత జాకీ తెలుగులో ంటిన్యూ అవుతాడేమో చూడాలి!**

ఎప్పుడూ నవ్వుతూ జోవియల్‌గా ఉం మూర్తి ముఖం అలా సీరియస్‌గా కనిపించే రికి అందరూ కంగారుగా అతని చుట్టూ చే పోయారు ''ఏమైంది మూర్తీ.. ఎందుకల ఉన్నావ్'' అంటూ.

'అరె.. ఏమిటిది? నవ్వకపోతే ఏదో కొం అంటుకుపోయినట్లు అందరూ ఇలా పర మర్శలు చేస్తున్నారు?' విసుగ్గా అనుక న్నాడు.

''ఏం లేదు'' అన్నాడు సీరియస్‌గానే.

అందరూ దూరంగా వెళ్లిపోయారు మూర్తికి కాస్త ప్రశాంతంగా అనిపించింది.

అంతలోనే సీనియర్ క్లర్క్ ఉదాసీనం అతని దగ్గరకొచ్చాడు.

పేరుకు తగ్గట్లు అతనెప్పుడూ ఉదాసీనం గానే ఉంటాడు. అతని ముఖంలో నవ్వునే మచ్చుకేనా కనిపించదు. అంతేకాదు ఆఫీసులో ఏ ఇద్దరు నవ్వుతూ మాట్లాడుకుంటున్నా భరించలే డతను. వాళ్లమీద ఆఫీసరుకి లేనిపోనివి చెప్పి తిట్టి స్తుంటాడు.

''ఏవండీ మూర్తిగారూ... ఏంటి సంగతులు? అలా క్యాంటిన్‌కెళ్లి కాఫీ తాగి వద్దామా'' అన్నాడు ఆప్యాయత ఒలకపోస్తూ.

మూర్తికి ఒళ్లు మండిపోయింది.

ఎంత తను నవ్వకుండా సీరియస్‌గా ఉంటే మాత్రం... తననీ వాడినీ ఒకే గాటికి కట్టేసుకుని తనతో స్నేహం కుదిర్చేసుకుందామనుకుంటాడా?

''నాకు పనుందండీ'' అంటూ తప్పించుకు న్నాడు అప్పటికి.

అతని స్నేహితులు ఒకళ్లిద్దరు వచ్చి అప్పుడ ప్పుడు ఏదేదో చెప్పి అతన్ని నవ్వించాని చూశారు కానీ ప్రయోజనం లేకపోయింది.

మూర్తికా రోజంతా ఎంతో భారంగా చికాకుగా అనిపించింది.

మధ్యమధ్యలో ఈ 'ఉదాసీనం'గాడి గొడవొకటి.

సాయంత్రమయ్యేసరికి తల బరువుగా... అలసటగా అనిపించింది.

★ ★ ★

అలా ఒకటి...రెండు...మూడు రోజులు కామెడీ ట్రాక్ లేని సినిమాలా గడిచిపోయాయి.

తను నవ్వకపోవడం వల్ల చుట్టుపక్కల మను షుల్లో వస్తున్న మార్పులని విచిత్రంగా గమనిస్తు న్నాడు మూర్తి.



పిల్లలు ఈ నాలుగు రోజుల నుంచీ తన దగ్గరకే రావడం మానేశారు.

ఆఫీసులో స్నేహితులు దూరమైపోయారు. బాస్ కూడా ఎప్పుడూ చికాకు పడుతున్నాడు.

పరిచయమున్న కిరాణా కొట్టువాడు, కూరల మ్మేవాడు, బస్ కండక్టర్ కూడా తనని శత్రువుని చూసినట్లు చూస్తున్నారు.

అన్నిటినీ మించి.. తలంతా బరువుగా, ఏదో అనీజీగా... పెద్ద రోగమొచ్చినట్లు ఫీలింగ్!!

రాత్రిళ్లు నిద్ర కూడా సరిగ్గా పట్టడం లేదు.

మూర్తికి చాలా ఆశ్చర్యంగా అనిపించింది.

నవ్వుని తనేదో నవ్వులాటలాగ తీసిపడేశాడు గానీ నవ్వకపోతే ఈ ప్రపంచమే తలక్రిందులైపోయే లాగుందేమిటి?!

పందెం సంగతి మరిచిపోయి కాసేపు హాయిగా నవ్వేద్దామన్న కోరిక అతనికి చాలా బలంగా కలగసాగింది.

ఆ రోజు సాయంత్రం అతను ఆఫీసు నుంచి ఇంటికొచ్చేసరికి నీలిమ ఇంట్లో ఎక్కడా కనపడ లేదు.

ఇద్దరు పిల్లల్నీ తీసుకుని బెడ్‌రూమ్‌లోకి దూరాడు.

అద్దంలో తనని తానే చూసుకుని కళ్లు చికిలించాడు. పళ్లికిలించాడు.

కోతిలా గంతులేస్తూ కిచకిచమన్నాడు.

అది చూసి పిల్లలిద్దరూ పకపకా నవ్వారు.

మూర్తి కూడా వాళ్లతో పాటూ నవ్వాడు. అలా వాళ్లనాడిస్తూ పడీపడీ నవ్వాడు. దాదాపు అరగంట సేపు అలా నవ్వుతూనే ఉన్నారు ముగ్గురూ.

ఎప్పుడొచ్చిందో తెలీదు.. గుమ్మంలో నిలబడి నీలిమ వీళ్లనే చూస్తోంది. తేలుకుట్టిన దొంగలా మెల్లగా జారుకున్నాడు మూర్తి.

ఈసారి వస్తోన్న నవ్వుని దాచుకోవాల్సిన అవసరం నీలిమకి కనపడలేదు.

★ ★ ★

మర్నాడు ఆఫీసుకెళ్తూ అలవాటు ప్రకారం డాబామీద అమ్మాయిని చూసి, మరుక్షణంలోనే తలతిప్పి తమ వీధిగుమ్మంలో నిలబడ్డ నీలిమకేసి చూశాడు మూర్తి.

నీలిమ కిసుక్కుమని నవ్వింది.

మూర్తి కూడా సిగ్గుపడుతూ నవ్వాడు.

వీళ్లిద్దరూ నవ్వుకోవడం చూసి, మేడమీది అమ్మాయి కూడా పక్కకి తిరిగి నవ్వుకుంది.

ఆ నవ్వు అలా అంటువ్యాధిలా అందరికీ అంటుకుని క్రమంగా విశ్వవ్యాప్తమయింది!